నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | ఏప్రిల్ 04, 2024 | www.navatelangana.com

6 నుంచి పోలింగ్ సిబ్బందికి శిక్షణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ మూడు శాసనసభ నియోజకవర్గాలలో ఎన్నికల సిబ్బందికి ఆరు నుంచి మొదటి విడత శిక్షణ ఇస్తున్నట్లు నోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు నియోజక వర్గాల్లో 4807 మందికి శిక్షణ మొదటి శిక్షణలో పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఆదేశానుసారం ప్రిసైడింగ్ అధికారులు, సహాయక ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు మూడు కళాశాలల్లో శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేశారు.మహబూబ్ నగర్ నియోజక వర్గం వారికి ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో 2087 మందికి, జడ్చర్ల నియోజక వర్గం వారికి బీఆర్ఆర్ డిగ్రీ కళాశా లలో 1376 మందికి, దేవరకద్ర నియోజక వర్గం వారికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 1344 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఈశిక్షణా కార్యక్రమంలో 1233 పీఓలు, 1219 ఏపీఓలు, 2355 మంది ఓపీఓ లకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణకుగాను 6గురు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, 26 మంది మాస్టర్ ట్రైనర్లు, 26 మంది సాంకేతిక సిబ్బంది శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు.. ఎన్నికల శిక్షణకు వచ్చే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన ఫారం-12 దరఖాస్తు చేసుకోవాలి. ఈ దరఖాస్తుతో పాటు నియామకం ఆర్డర్ కాపీ మరియు ఎపిక్ కార్డు జతపర్చాలని సూచించారు.

అతివేగంతో ఆర్టీసీ బస్సును ఢీ

నవతెలంగాణ-గండీడ్



అతివేగంతో ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ పలువురికి గాయాలైన ఘటన బుధవారం మండలంలోని అంచన్ పల్లి గేటు సమీపంలో చోటు చేసుకున్నది.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం తాండూర్ డిపో నుంచి మహబూబ్‌నగర్ వస్తున్న ఆర్టీసీ బస్సు నెం.టీఎస్ 24 టిఏ 5859 అంచన్ పల్లిగేటు సమీపంలో మహబూబ్ నగర్ నుండి అతి వేగంగా వస్తున్న లారీ నెం.టీడీ 39 యూసీ 1499 ఢీకొట్టడంతో బస్సులో కుడివైపు కూర్చున్న ప్రయాణికులు వికారాబాద్ జిల్లా,హస్నాబాద్ గ్రామానికి చెందిన శివ,గణేష్ లకు గాయాలయ్యాయి.ఆర్టీసీ బస్సు డ్రైవర్ మహేష్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

పేరుకే క్రీడా ప్రాంగణాలు..

- నిర్వహణ శూన్యం



గండీడ్ : పేరుకే క్రీడా ప్రాంగణాలు నిర్వహణ శూన్యం అన్నట్లుగా మండల పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు దర్శనమిస్తున్నాయి. బుధవారం జంగం రెడ్డి పల్లి గ్రామంలో పిచ్చి మొక్కలకు నిలయమైన క్రీడా ప్రాంగణం పట్టించుకోని అధికారులు.గ్రామాలలో యువత,విద్యార్థులకు క్రీడలలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి మరియు ఆరోగ్యమైన జీవితం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది.జంగం రెడ్డి పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణంలో పిచ్చి మొక్కలకు నిలయంగా మారడంతో ఆటలు ఆడేందుకు ఉపయోగం లేకుండా పోయింది.క్రీడా ప్రాంగణంలో వాలీబాల్,ఖోఖో,కబడ్డీ కోర్టులు ఏర్పాటు చేసి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఉపయోగపడే విధంగా చేయాలి గాని వాలీబాల్ కోర్టు స్తంభాలు మాత్రమే ఏర్పాటుచేసి,సింగిల్,డబుల్ బార్లు ఏర్పాటు చేసి చేతులు దులిపేసుకున్నారు.కానీ ఎన్నడూ నిర్వహణ బాధ్యతలు చేపట్టలేదు,క్రీడా ప్రాంగణం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఉత్సాహంగా కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు



మహబూబ్ నగర్ : జీకే మాస్టర్ కరాటే ఇండియా వీఐపీ బ్లాక్ బెల్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హమ్మింగ్ బర్డ్స్ స్కూల్‌లో బుధవారం విద్యా ర్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్ష లకు సీనియర్ కరాటే ఇలియాస్ బిన్ సిద్ధిఖీ ఎగ్జామినర్‌గా విణా వ్యవహరి ంచారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలని కోరారు. కరాటేలో రాణించే విద్యార్థులు చదువులో కూడా ముందుంటారని అన్నారు. కరాటే మాస్టర్ సయ్యద్ ఆశ్వాక్ మాట్లాడుతూ ఈ కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలో 13 మంది విద్యార్థులు గ్రీన్ బెల్టు, 2 మెరూన్ బ్రౌన్, 6 విద్యార్థులు ఎల్లో బెల్టులు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తేజోమయి, కరాటే మాస్టర్లు ఆశ్వాక్, లక్ష్మణ్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికలు సజావుగా నిర్వహిస్తాం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



వచ్చే పార్లమెంటు ఎన్నికలలో పోలీస్ అధికారులు అందరినీ సమన్వయంతో పని చేస్తూ ఎన్నికలను సజావుగా నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం మహబూబ్ నగర్ పార్లమెంట్ పోలిసు ఇంచార్జి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు మహబూబ్ నగర్ పార్లమెంట్ కాన్స్టిటెన్సీ పరిధిలోని పోలీస్ అధికారులు అందరు సమిష్టి కృషితో ముందుకెళ్లాలన్నారు. జిల్లా సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని, కాన్స్టిటెన్సీ సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మద్యం, నగదు, నియంత్రణ పై చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులు ప్రధానంగా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో అదనపుర్ ఎస్పీ రాములు, మహబూబ్ నగర్ వెంకటేశ్వర్లు,రమణ రెడ్డి(దేవరకద్ర ఇంచార్జి పొలిసు ఆఫీసర్), నర్సిములు (జడ్చెర్ల ఇంచార్జి పొలిసు ఆఫీసర్), నారాయణపేట లింగయ్య (నారాయనపేట ఇంచార్జి పొలిసు ఆఫీసర్), నారాయణపేట మహేష్ (మక్తల్ ఇంచార్జి పొలిసు ఆఫీసర్), షాద్నగర్ రంగస్వామి (షాద్నగర్ ఇంచార్జి పొలిసు ఆఫీసర్), పరిగి కరుణాసాగర్ రెడ్డి (పరిగి ఇంచార్జి పొలిసు ఆఫీసర్) పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ఉగాదికి పస్తులేనా ?



మహబూబ్ నగర్ : జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు లేక ఉగాదికి పస్తులు ఉండవలసిందేనని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. బుధవారం తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్,సీఐటీయూమహబూబ్ నగర్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్‌కి, డీఎల్పీఓకి, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌కి, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా కలెక్టర్ రవినాయక్ జిల్లా సమావేశం నిర్వహించి ఎంపీఓలకు పెండింగ్ జీతాల గురించి ఉగాదికి రెండు మూడు నెలల జీతమయిన ఇవ్వాలని ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నునల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లోను,మేజర్ గ్రామ పంచాయతీలో మూడు నుంచి ఐదు నెలలు, మైనర్ గ్రామ పంచాయతీలో ఐదు నుంచి 14 నెలల జీతాలు బకాయిలు ఉన్నాయన్నారు. ఈ రకంగా కార్మి కుల జీతాలు నెలల కొద్ది బకాయి పెట్టి వారిని బెదిరించి అదిరించి రోజంతా పనిచేయించడం అన్యాయం అన్నారు.ఏనాటికైనా పర్మినెంట్ ఉద్యోగులుగా మారతామని ఆశతోనే ఎన్ని నెలలు బకాయి ఉన్నా పనులు చేస్తున్నారని. బకాయి వేతనాలు తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మైబు,నారాయణ, తిరుపతయ్య ,నాగన్న పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందజేత



రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని దొండ్లపల్లి గ్రామానికి చెందిన ముల మర్త వెంకటేష్ కూతురు స్వాతి,చోక్కంపెట్ గ్రామ పంచా యతీకి చెందిన కీ'శే మంచాల అంజయ్య కూతురు సంతోష వివాహానికి బీఆర్ఎస్ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి రంజిత్ గౌడ్, శశిధర్, మూల మర్త రాము, నెల్లి రామస్వామి,సర్పంచ్ మంచాల కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ ఆవుల మంద లక్ష్మయ్య, వార్డు సభ్యులు మంచాల నర్సింహులు, బత్తుల యాదయ్య గౌడ్, గ్రామ కోఆప్షన్ మెంబెర్ అజమోద్దీన్, అభిమన్యు యువసేన నాయకులు మంచాల మల్లేష్, బీఆర్ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షులు మంచాల ప్రేమ్ కూమార్, మంచాల రాజు, నత్తిశంకర్, శాంతయ్య, కావాలి ఆంజనేయులు, సురేష్, వాహబ్, మంచాల నర్సింహులు, యాదయ్య, రవి కుమార్, పోతుల రాములు, పాల్గొన్నారు.

మంటల్లో పాలమూరు

- లెక్కకు మించిన ఆస్తులు అగ్గి పాలు
- దగ్ధం అవుతున్న అడువులు...
- బూడిదవుతున్న వ్యక్తిగత సామాజిక ఆస్తులు
- మొన్న జరిగిన పెబ్బేర్ గోదాంలో 16 కోట్ల ఆస్థి నష్టం
- సాంకేతిక కారణాల పేరుతో దాట వేసే దోరణి
- ఎండలు ముదిరితే మరిన్ని అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం
- అగ్ని ప్రమాదాల నుంచి ఆస్తులను కాపాడాలి

మంటలతో పాలమూరులో ఆస్తులు అగ్గి పాలవుతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు ఉమ్మడి జిల్లాలో అగ్నిప్రమాదాలు ప్రతి రోజు ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. కోట్ల కొద్ది ఆస్తులు బూడిదలౌవుతున్నాయి. వ్యక్తిగత ఆస్తులు, దట్టమైన నల్లమల అటవీప్రాంతంతో పాటు ప్రభుత్వ సామాజిక ఆస్తులు సైతం కాలి బూడిదవుతున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కొరవడటంతో సకాలంలో మంటలు ఆర్పక పోవడంతో ఆస్తులు మంటలకు కాలి బూడిదవుతున్నాయి. మునుముందు ఎండలు ముదిరితే... మరిన్ని జరిగే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా అగ్నిమాఫక సిబ్బంది అప్రమతంగా ఉండి అగ్నిప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నారు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అగ్ని ప్రమాదాలు అధికమౌతున్నాయి.ముఖ్యంగా జిల్లాలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరుకున్నాయి. ఏ చిన్న మంట అయినా... వేగంగా విధ్వంసం సృష్టించే అవకాశాలున్నాయి. వేసవి మొదటి నుండే జిల్లాలో మంటలు చెలరేగడం మొదలయ్యాయి.నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి,చెన్నపురావుపల్లి క్యాంపురాయారం గ్రామాలల్లో పది రోజుల క్రితం జరిగిన అగ్నిప్రమాదం మరవకముందే పెబ్బేర్ మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ గోదాం మంటల్లో చిక్కుకున్నది. అధికారిక లెక్కల ప్రకారం రూ. 16 కోట్ల ఆస్తి అగ్నికి ఆహుతి అయ్యింది. 70 వేల గన్నీ బ్యాగుల విలువ 10 కోట్లు, కోటీ విలువ గల వరి దాన్యంతో పాటు ఐదు కోట్ల అంచనా కల్గిన గోదాం కాలి బూడిదయ్యింది. ఇక మన్ననూర్ అభయారణ్యంలో అనేక విలువైనా చెట్లు కాలిబూడిదయ్యాయి.



అమ్రబాద్, మన్ననూర్, దోమలపెంట పరిధిలో గత మూడు వారాలుగా ఐదు సార్లు అగ్ని ప్రమాదాలు జరిగాయి. కొమ్మన్‌పెంట నుంచి కొల్లంపెంట దాక 100 హెక్టార్లలో అగ్ని ప్రమాదాలు జరిగాయి. తాటి గుండాల వజ్రవాగు మడుగు, 250 హెక్టార్లు, రాంపూర్ పుల్లయ్యపల్లి దాక 100 హెక్టార్లు, కిన్నెర గుండం, ఎల్మాయిగుంట, తుమ్మగుంట కాల్వ ప్రాంతాలలో 100 హెక్టార్ల మేర కాలిపోయింది. తవిళపెంట,నీలారం బండల వరకు 50 హెక్టార్ల వరకు కాలిపోయింది. మనుముందు ఎండలు ముదిరితే ఇంకా ఎన్నీ ప్రమాదాలు జరుగతాయోనని ఎజెన్సీ వాసులు భయపడుతున్నారు.

ఆస్తులకు బద్రత కరువు

పొంచి ఉన్న అగ్ని ప్రమాదాల వల్ల ఆస్తులకు బద్రత లేకుండా పోయింది. ముఖ్యంగా ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట దిగుబడిని ఇంట్లో దాచుకున్నా ప్రమాదావశత్తు కాలిపోతున్నాయి. 2166 చ.కి వీస్తీర్ణం కల్గిన నల్లమలలో సరైన సామర్థ్యం కల్గిన అగ్నిమాపక కేంద్రాలు లేవు.ఎక్కడో ఉన్న అచ్చంపేట నుంచి వచ్చి నల్లమలలో మంటలు అర్పే అవకాశాలు లేవు. ముఖ్యంగా పెబ్బేరులో అగ్నిమాపక కేంద్రం ఉంటే గోదాముల్లో అంత బారీ విధ్వంసం జరిగేది కాదు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆస్తులతో పాటు వ్యక్తిగత సామాజిక ఆస్తుల పట్ల నష్ట జరగకుండా చూడాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

గోదాముల్లో ఉన్న ధాన్యానికి భద్రత కల్పించాలి



గోదాములలో ఉన్న దాన్యం అగ్ని ప్రమాదానికి గురికాకుండా చూడాలి. ముఖ్యంగా వ్యక్తి గత ఆస్తులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి. అవసరమైన చోట అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఆదునిక యంత్ర సామాగ్రిచేత మంటలు ఆర్పాలి.నల్లమల అటవీ ప్రాంతం వంటి సామాజిక ఆస్తులకు రక్షణ కల్పించాలి.లేనిచో అరుదైన జంత, వృక్ష, ఔషద సంపదకు నష్టం జరుగుతోంది.

ఎండి జబ్బార్,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వనపర్తి

కురువ యాదవులను ఆదుకొంటాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ...మహబూబ్ నగర్



నాడు శ్రీకృష్ణుడు ధర్మం వైపు నిలబడి అధర్మాన్నిఓడించాడని, అసెంబ్లీ ఎన్నికల్లో అధర్మాన్ని ఓడించడానికి, ధర్మాన్ని గెలిపించడానికి యాదవులు ధర్మం వైపు నిలిచి కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారు అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన, గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతన్న ఆధ్వర్యంలో జరిగిన యాదవ సోదరుల ఆత్మీయ సమ్మేళనం లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం యాదవుల బాగుకోసం ఆలోచించలేదు, కేవలం యాదవుల ఓట్ల కోసం ఆలోచించి, మనలను ఆగం చేసిండు కేసిఆర్ అని ఆయన మండిపడ్డారు. గతంలో గొర్రెల కోసం కట్టిన డిడిలను ముఖ్యమంత్రి ఒప్పించి మీకు ఇప్పించే ప్రయత్నం చేశామని, రెండు మూడు రోజుల్లో మీకు బ్యాంకు ఖాతా లో డబ్బులు జమ అవుతాయని బ్యాంకు అధికారులు మీ ఖాతాలను క్షుణ్ణంగా పరిశీలించి మీమీ ఖాతా లలో డబ్బు జమ చేయడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. మేక పాలు చాలా శక్తివంతమైనవి, శ్రేష్టమైనవి, ఔషధ గుణాలుఉంటాయన్నారు.అలాగే యాదవులు కూడా చాలా శక్తివం తమైనవారు, యాదవుల మనసు కూడా చాలా గొప్పదని ఆయన చెప్పారు. మనం ఒక్కరే సంతోషం గా ఉంటే సరిపోదు, మన చుట్టూ ఉన్న అందరూ సంతోషం గా ఉండాలన్నారు. అందుకే ఖచ్చితంగా యాదవుల అభ్యున్నతి కోసం ఎన్నికల అనంతరం ప్రణాళికలు సిద్ధం చేస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. మన తాతలు, తండ్రులు మనం గొర్రెల కాపరులు గా ఉన్నాం, కానీ, మన పిల్లలు భవిష్యత్తు లో ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత పదవులను సాధించేందుకు అవసరమైన విధంగా విద్యాసంస్థలు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, నీటి ప్రాజెక్టులు నిర్మాణం చేసుకొందామని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో మన మహబూబ్ నగర్ ఎంపి అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి రేవంత్ రెడ్డి గారికి బహు మతి గా ఇద్దాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ ఎంపిఅభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఎస్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డీసీసీ కార్యదర్శి కృష్ణయ్య యాదవ్, యాదవ సంఘం సభ్యులు రాములు యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్, గోవింద్ యాదవ్, యాదయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్,బాలమణి, పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కనీస కూలి రూ600 ఇవ్వాలి

- ఎఐఎడబ్ల్యుయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాలా మోహన్

నవతెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



ఉపాధి హామీల కూలీలకు కనీస 600 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు.బుధవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతుతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నైపుణ్యం లేని మాన్యువల్ కార్మికులకు రాష్ట్రాల వారీగా వేతన రేట్లకు సంబంధించి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌ను ఆల్ ఇండియా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా తీవ్రంగా ఖండిస్తోంది అని అన్నారు. ఈ నోటిఫికేషన్ ద్వారా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు సవరించబడ్డాయన్నరు, అయితే వేతనాల పెరుగుదల తిరువగమనంలోనూ, యొక్క లక్ష్యాన్ని నెరవేర్చడానికి ఏ మాత్రం సరిపోదని వారన్నారు.నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి తగ్గుదలను పరిగణనలోకి తీసుకుంటే, మంత్రిత్వ శాఖ నుండి ఉపాధి హామీ కూలీలు, దేశ అభివృద్ధిని కోరుకునే మేధావులు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఆశించిన లక్ష్యాలకు భిన్నంగా ఉన్నాయని అన్నారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ వర్కింగ్ పేపర్ కూడా ఇటీవలి సంవత్సరాలలో గ్రామీణ భారతీయ వేతనాలు కొనుగోలు శక్తిహెచ్చరించారు ధోరణులను సూచిస్తుందని తెలిపిందన్నారు. ఇది "ఇండియన్ లేబర్ బ్యూరో ప్రచురించిన గ్రామీణ నెలవారీ వేతన సూచికతో పాటు,వేతనాలలో ప్రస్తుత సవరణ కూలీల జీవితాల అధ్వాన్నమైన పరిస్థితిని పరిష్కరించడంలో కార్మికులకు కనీస వేతనం యొక్క హక్కును నిర్ధారించడంలో కూడా విఫలమైందని అన్నారు. చట్టం, 2005లోని సెక్షన్ 6, కనీస వేతనాల చట్టం, 1948లో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా, వివిధ ప్రాంతాల ప్రయోజనాల కోసం వేతన రేటును నిర్ణయించింది. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం కింద హామీ ఇవ్వబడిన వేతనాల కంటే అలా నోటిఫై చేయబడిన వేతనాలు తక్కువగా ఉండకూడదని నిబంధన సూచిస్తుంది. గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్‌పై స్టాండింగ్ కమిటీ తన నివేదికలో (2024 ఫిబ్రవరి 8న పార్లమెంటులో) 2008 నుండి వేతనాల పరిమాణాన్ని గమనిస్తే, పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు ఏమాత్రం లేదని కమిటీ గుర్తించాలని సిఫార్సు చేసింది. ఈ తరుణంలో వ్యవసాయ కార్మికులు ,తాపీపని/ఇతర పనుల్లో నిమగ్నమైన ఇతర కూలీలు కింద హామీ ఇచ్చే వేతనం కంటే ఎక్కువ రోజువారీ వేతనం పొందుతున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు దున్న ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని మత్స్యకారులకు కాంగ్రెస్ అండ

- రాష్ట్ర ఫిషర్ కార్పోరేషన్ చైర్మన్ మోట సాయి కుమార్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబ సభ్యులందరూ బీఆర్ఎస్, బీజేపీ కోటిల రాజకీయాల ప్రలోభాలకు కాంగ్రెస్ పార్టీ అందరికీ అండగా ఉందని రాష్ట్ర ఫిషర్ కార్పొరేషన్ చైర్మన్ మోట సాయికుమార్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 10 సంవత్సరంలలో బీఆర్ఎస్ పార్టీ మత్స్యకారులు పట్టించుకోలేదని వారు ఆరోపించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు భాగంగా అధికారంలోకి వచ్చిన 100 రోజులలోని కార్పొరేషన్ పదవులు భర్తీ చేసి నిధులు కేటాయించాలని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బీఆర్ఎస్, బీజేపీ కూటిల రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు.

ఏ ఎన్నికలలో కూడా ముదిరాజులకు మత్స్యకార కుటు ంబాలకు ఈ రెండు పార్టీలు కేటాయించి గెలిపించిన దాఖలు లేవని తెలిపారు. ఇప్పుడు చెప్పుకుంటున్న ఈటెల రాజేందర్ ఎంపీ సీటు కూడా ఓడిపోయే దేనని వారు తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడు సీట్లు ఇవ్వగా ఒక సీట్లో గెలిపిం చుకు న్నామని తెలిపారు.మహబూబ్ నగర్ పార్లమెంట్ పోటీ చేస్తున్న డీకే అరుణమ్మ ఇంటికి మత్స్యకారులను ఏనాడు పిలిచిన దాఖలు లేవని వారు ఆరోపించారు. ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలలో 15 లక్షల మత్స్యకార కుటుంబాలు ఉన్నాయన్నారు.అందరు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని తెలిపారు. ఈ రెండు స్థానా లలో భారీ మెజార్టీతో గెలుస్తున్నామని బీమా వ్యక్తం చేశారు.6న తుక్కుగూడలో జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా నుండి మత్స్యకారు పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు.మహబూబ్ నగర్ ఇన్చార్జిగా గోనెల అంజనేయులు, కొడంగల్ రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, షాద్‌నగర్ శ్రీశైలం మేకల, దేవరకద్ర సదా వెంకటేష్, నారాయణపేట పటేల్ శ్రీనివాస్,జడ్చర్ల ఆనంద్ నియమించారు. వీరం దరూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తారని తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



మహమ్మదాబాద్ :చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, బాటసారులు దాహర్తిని తీర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహమ్మదాబాద్ తహసీల్దార్ తిరుపతయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ శాంతి రంగ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఎండల తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నదన్నారు. నిత్యం పరిసర గ్రామాల నుంచి మండలానికి వచ్చే ప్రజలకు దాహర్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, ప్రదీప్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, మాజీ సర్పంచ్ రాజేశ్వర్,పవన్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ అశోక్ కుమార్, వేణు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆడకూతరు పెండ్లికి ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని సింగమ్మ గూడ తండా గ్రామ పంచాయతీలోని కేశ్య నాయక్ తండాకు చెందిన రాత్లవత్ రాములు నాయక్ కూతురు శ్రీదేవి,.కుచ్చర్కల్ గ్రామానికి చెందిన నందిగామ గోపాల్ కూతురు వైష్ణవి వివాహానికి బీఆర్ఎస్ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయన్ని యూవసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చాందినర్సింహ నాయక్ తనయుడు శ్రీనివాస్ నాయక్, మాజీ వార్డు మెంబర్ బాలు నాయక్, సర్యా నాయక్, రమేష్ నాయక్, సోమ్ల నాయక్, రమేష్ నాయక్ , కరుణాకర్ గౌడ్, నర్సింలు, మాజీ సర్పంచ్ గిరి, యాట రమేష్, చెన్నయ్య, రాజేష్ గౌడ్, చెక్కల రాఘవేందర్, చెక్కల శేఖర్, రజినీకాంత్, శ్రీకర్, వినయ్, నాగేష్ గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు బీజేపీకి ఓటు వెయ్యాలి : డీ కె అరుణ

నవతెలంగాణ బాలానగర్

ప్రతీ ఒక్కరు బీజేపీకి ఓటు వెయ్యాలని మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణ ప్రతీ ఇంటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరేంద్ర మోడీ పథకాలు ప్రజలకు పూర్తిగా అర్థం అయ్యేటట్టు వివరించా లన్నారు. కరోనాకాలంలో పేదలందరికి ఉచితంగా టీకాలు వేశారు. ఒక్కొక్కరికి ఐదు కిల్లోల బియ్యం ఉచితంగా ఇస్తున్నా మన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వం లో ప్రతీ ఒక్కరు ఇంటికి వెళ్లి ఓటు అడగాలని అన్నారు.



100 రోజుల్లో అనేక విజయాలు సాధించాం

- వీఆర్ఏల రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది కావలి గోవింద్



పెబ్బేరు :రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అనేక విజయాలు సాధించారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపినట్లు వీఆర్ఏల రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది కావలి గోవింద్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు తూచ తప్పకుండా అమలు చేస్తూ విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. అదేవిధంగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని వీఆర్ఏ సంఘం తరపున రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాల ప్రచార భాగంలో మా వంతు కృషి కాంగ్రెస్ తరపున పూర్తిస్థాయిలో ఎంపీ స్థానాలను గెలుపుకు కృషి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర వీఆర్ఏ సంఘం తరపున ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

6న ఎం రాములు సంస్మరణ సభ

నవతెలంగాణ - వనపర్తి



శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎం. రాములు ఇంటి దగ్గర ఆయన సంస్మరణ సభ ఏర్పాటు చేయనున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.డి జబ్బార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలు ఈ సంస్మరణ సభకు హాజరుకావాలని ఆయన కోరారు.

అధికారుల అవినీతిపై చర్య తీసుకోవాలి: సీపీఐ



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మున్సిపల్ చైర్మన్, అధికారుల అవినీతిపై విచారణ జరిపించి చట్టరీత్యా చర్య తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం, పట్టణ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత తహసీల్దార్ కార్యాలయం వద్ద నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్య తీసుకోవాలనిడిమాండ్ చేస్తూ సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలోతహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడారు. మున్సిపాలిటీకి 13,14,15 ఫైనాన్స్ నుంచి, టి యు ఐ ఎఫ్ డి సి,ఎఫ్ఎఫ్‌సి తదితరపథకాల కింద రూ. 18 కోట్లు మంజూరు అయిందన్నారు.నిబంధనలకు విరుద్ధంగా, అడ్డగోలుగా నిధులు ఖర్చు చేశారన్నారు. ఫలితంగా అందులో తొమ్మిది కోట్ల అవినీతి జరిగిందన్నారు. అవినీతికి నిరసనగా చైర్మన్ పై ఆరుగురు కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టారని, ఏప్రిల్ 4వ తేదీన ఓటింగ్ ఉందన్నారు. అవినీతిపై విచారించి బాధ్యులపై చర్య తీసుకునే వరకు పోరాడుతామని హెచ్చరించారు. ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి భాస్కర్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, బీడీ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రవీందర్, నాయకులుమల్లేష్ లక్ష్మీనారాయణ, నిస్సార్, ఇజ్రాయేల్ ,సౌలు, తదితరులు పాల్గొన్నారు.

పండగపూట పస్తులేనా.. ?

నవ తెలంగాణ - పెబ్బేరు



వనపర్తి జిల్లాలో ఉన్న అర్చకులకు మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి పివి లక్ష్మీకాంతాచార్యులు అన్నారు. గత ఏడాది అక్టోబర్ నుండి ఆర్డర్ కప్ తీసుకున్న అర్చకులు కూడా ఇంతవరకు వేతనాలు అందక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతి నెల ఐదో తారీకు నుండి పదో తారీకు లోపల వేతనాలు వేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. కనీసం వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని అదేవిధంగా హెల్త్ కార్డులు కూడా ఇప్పించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని అదేవిధంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పీవీ లక్ష్మీకాంత్ ఆచార్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్రావు కోశాధికారి బాల లింగయ్య ఉపాధ్యక్షుడు నటరాజ్ స్వామి కార్యదర్శి విరాట చార్యులు సలహాదారులు వెంకటయ్య బాలకృష్ణ మండల ఇన్చార్జులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

వేసవికాలంలో పిల్లల జాగ్రతలపై అవగాహన



ఆత్మకూర్ :వేసవికాలంలో పిల్లలపై తీసుకోవలసిన తగు జాగ్రతలపై చర్యల గురించి తల్లిదండ్రులకు ఆత్మకూరు బస్టాండ్‌లో అవేర్నెస్ ప్రోగ్రాం ఆత్మకూరు పోలీస్ యంత్రాంగం నిర్వహించారు. పోలీసులు మాట్లాడుతూ వేసవికాలంలో పిల్లలపై తీసుకోవలసిన తగు చర్యల గురించి తల్లిదండ్రులకు వివరించారు.పిల్లల్ని బావులలో ఈతకు పంపించరాదు,స్నేహితులతో దూర ప్రయాణాలు వంటివి చేయనివ్వరాదు, పిల్లలకు బైకులు ఇవ్వవద్దు,పిల్లలని ఎక్కువగా ఎండలో తిరగనివ్వరాదు,వీలైనంతవరకు ఇండోర్ గేమ్స్ ఆడే ప్రయత్నంచేయించాలి, స్నేహితులతో కలిసి దూరప్రాయణాలను మానుకోవాలి,మొబైల్ ఫోన్ చేతికి ఇవ్వరాదన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా పిల్లలపై చెడు ప్రభావం పడే అవకాశం ఉన్నదన్నారు. తెలియని స్నేహితుల ఇంటికి పంపించరాదు,బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా వాటర్ బాటిల్ ను మరియు గొడుగుని తీసుకువెళ్లాలి.,పిల్లల చేతిలో సెల్ఫోన్ ఉంటే ఆన్‌లైన్ గెమ్స్ ఆడే ప్రయత్నం చేస్తారు కాబట్టి తగు జాగ్రత్త వహించాలి . ,సెల్ ఫోన్ లోకి వచ్చే ఓటీపీలను ఎవరికి చెప్పరాదు,ఒకవేళ ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి అడిగితే నేరుగా సంబంధిత బ్యాంకు అధికారికి లేదా సంబంధిత పోలీసు అధికారికి సమాచారం అందించాలి, ఫోన్ లో ఓటీపీలు చెప్పడం వల్ల సైబర్ నేరగాళ్ల తమ అకౌంట్లో ఉన్న డబ్బులు మీకు తెలియకుండానే దోచుకుంటారు,కాబట్టి వీలైనంతవరకు పిల్లల చేతికి ఫోన్ ఇచ్చే ప్రయత్నం చేయకండి.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్: బాలేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్స్: భీమన్న, బాలరాజు, రాణి పాల్గొనడం జరిగింది.

దంతనూర్‌లో ఉచిత వైద్యం

- డాక్టర్ ఇల్లూరికి బాధితుల అభినందనలు..
- రాహుల్ మల్టి స్పెషాలిటీ ఆస్పత్రి సిబ్బందిమందులు పంపిణీ



మదనాపురం:మండలంలోని దంతనూర్ గ్రామంలో గత 40 రోజుల నుండి తీవ్ర జ్వరాలతో,కీళ్లనొప్పులతో బాదపడుతూ ఇబ్బందులు పడుతున్న బాధితులకు మెరుగైన చికిత్సలు అందించేందుకు కొత్తకోట రాహుల్ మల్టి స్పెషాలిటీ హాస్పటల్ ముందుకొచ్చింది.బుధవారం ఆస్పత్రి ఎండి ఇల్లూరి హరిన్ రెడ్డి అధ్వర్యంలో ఆస్పత్రి సిబ్బంది బాధితులకు పలు రకాల టెస్టులను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ప్రజల చేత పేరెన్నిక గల రాహుల్ హాస్పిటల్ బాదితులపై చొరవ చూపి గ్రామస్తుల పిలు పు మేరకు ముందుకు వచ్చిన సిబ్బందికి,ఎండి హరిన్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో డాక్టర్ మనిషా రెడ్డి, పిఎసి ఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు,నాయకులు,గ్రామస్తులు,సిబ్బంది పాల్గొ న్నారు.

ఈవీఎం, వీవీప్యాట్ల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి



పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు, వీ వీ ప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని 296 పోలింగ్ స్టేషన్లు, 11 ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలు, వీ వీ ప్యాట్ల ను మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి ఎంచుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మానవ ప్రమేయం లేకుండా పారదర్శకంగా, స్వేచ్ఛగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కంట్రోల్ యూనిట్లు 125 శాతం, బ్యాలెట్ యూనిట్లు 125 శాతం వివిప్యాట్ లు మాత్రం 140 శాతం తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీనిప్రకారం ప్రస్తుతం ఈ.వి.యం గోదాం లో నుండి 383 బ్యాలెట్ యూనిట్లు, 383 కంట్రోల్ యూనిట్లు 429 వివిప్యాట్ లను ఎంచుకొని పార్లమెంట్ ఎన్నికలకు ఎ.ఆర్.ఒ అయిన యం. నగేష్ అదనపు కలెక్టర్ రెవెన్యూ కు అప్పగిస్తున్నట్లు తెలిపారు.

మొదటి ర్యాండమైజేషన్ తర్వాత ఎంచుకున్న ఈవీఎంల జాబితా రాజకీయ పార్టీలకు అందజేసారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైనట్లు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం నగేష్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.ఆర్.ఎస్ నుండి సయ్యద్ జమీల్, కాంగ్రెస్ నుండి వేనాచారీ, టీడీపీనుంచి శంకర్, సీపీఐ(ఎం) యం. పరమేశ్వరా చారి, బీజేపీ నుంచి డి. ప్రవీణ్, యం. ఐ .యం నుండి యం. ఎ రహీమ్, సి.పి.ఐ(యం. ఎల్) డి. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి



నవతెలంగాణ - వనపర్తి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు పూర్తి స్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గోపాలపేట మండల పరిధిలోని ధనసింగ్ తండాలో నెలకొల్పిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్, ప్రత్యేక అధికారి లక్ష్మి బాయి తో కలిసి బుధవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం వద్ద మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషీన్లు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అధిక సంఖ్యలో హమాలీలను నియమించుకోవాలని, వెనువెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించేవిధంగా పక్కా ప్రణాళికతో పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన అన్నదాతలు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకుండా కనీస మద్దతు ధర కల్పించి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు తాగు నీరు, చలువ నీడ సహా ఒ .ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలనీ చెప్పారు . ఈ కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం రావచ్చని ఇంచార్జి ని ఆరా తీయగా 20 వేల బస్తాలు రావచ్చని అంచనాగ తెలిపారు. అనంతరం తండాలో తాగునీటి సరఫరా పై పంచాయతీ సెక్రటరీ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముందుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మార్వో శ్రీనివాసులు, యం.పి. వో. హుస్సేనప్ప, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, వ్యవసాయ అధికారులు, పి పి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్
- గోపాల్‌పేట పీహెచ్ సీని సందర్శించిన కలెక్టర్
- తాగునీటి సమస్యపై ఆరా



వనపర్తి :ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. గోపాల్ పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ ఎం నగేశ్ తో కలిసి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కై వచ్చిన రోగులను ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ఇన్ స్పెక్షన్ చేయడం జరిగింది. అత్యవసర మందుల నిల్వలు సరిగా మైంటైన్ చేయాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో పరీక్షలు చేసిన అనంతరం రిపోర్టులు సకాలంలో అందజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం కోసం వచ్చిన మహిళను ఆరోగ్యం గురించి, వైద్య సౌకర్యల గురించి ఆరా తీశారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం లోని గదులన్నీ పరిశీలించి పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వోఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.

తాగునీటి సరఫరాపై తహశీల్దార్ కార్యాలయంలో ఆరా

మండలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గోపాల్ పేట తహశీల్దార్ కార్యాలయంలో తాగు నీటి పై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు తాగునీటి ఇక్కట్లు దరి చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి డిమాండ్, సరఫరాకు సంబంధించిన వివరాల్ని ఎంపీవోతో అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మిషన్ భగీరథ నీటికి కొరత ఉన్న సమయంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

గోపాల్ పేట మిషన్ భగీరథ పంప్ హౌజ్ సందర్శన

గోపాల్ పేట మండల పరిధిలోని మిషన్ భగీరథ పంప్ హౌజ్ ను కలెక్టర్ సందర్శించారు. పంప్ హౌజ్ లో వాటర్ ట్రీట్ మెంట్ సక్రమంగా జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. ప్లాంట్ (డబ్ల్యూటీపీ) ని పరిశీలించారు. పంప్ హౌజ్ కు విద్యుత్ సరఫరా సక్రమంగా వస్తుందా లేదా అని ప్రశ్నించారు. కలెక్టర్ వెంట డీడబ్ల్యూవో లక్ష్మీబాయి, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎస్ ఈ జగన్ మోహన్, ఈఈ మేఘా రెడ్డి, ఏఈలు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు క్రిష్ణ కుమారి, మమత తదితరులు ఉన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణదేవరాయ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సుల్లో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.చంద్రశేఖర్ తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఏప్రిల్ 22 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష మే 24 న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటిగా పేరుగాంచిన వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రతి సంవత్సరం వివిధ కోర్సుల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుతున్నారని ఆయన తెలిపారు. సాంకేతిక విద్య కున్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో ఉద్యోగ పరంగా ఎంతో ప్రాముఖ్యత గాంచిన పాలిటెక్నిక్ సాంకేతిక విద్య నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తుకు మార్గదర్శనం చూపిస్తుందని ప్రిన్సిపాల్ అన్నారు. వనపర్తి కేడిఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని కోర్సుల వివరాలను ఆయన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులు ఉన్నాయని ఇందులో చేరడానికి పదవ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ అర్హతతో డీఫార్మసీలో కూడా సీట్లు ఉన్నాయని తెలిపారు.మొత్తం ఒక్కొక్క కోర్సులో 60 సీట్లు చొప్పున ఖాళీలు ఉన్నాయని వీటి కోసం ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో వచ్చేనెల ఏప్రిల్ 22 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించిందని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. వంద రూపాయల అపరాధ రుసుముతో ఏప్రిల్ 24 తేదీ వరకు దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని, 300 రూపాయల అపరాధ రుసుముతో ఏప్రిల్ 26 వరకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు.

అబద్ధపు హామీల కాంగ్రెస్‌ను ఓడించాలి

- కాంగ్రెస్ పాలనలో కరువు,విద్యుత్‌సమస్యలు
- భారాసను భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్



వనపర్తి : రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం, పదేళ్ల నిజమైన పాలన అందించిన భారాస ల మధ్య జరిగే ఎన్నికలని, ఈ ఎన్నికల్లో భారాస విజయం ఖాయమని నాగర్ కర్నూలు పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మి ఓట్లేసిన ప్రజలు వంద రోజుల్లోనే మోస పోయారన్నారు. గత పదేళ్ల తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు ఇప్పుడు కోరు కుంటున్నారని తెలిపారు. రైతులు కష్టాల్లో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరించి కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ లపై భారాస నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచే చేస్తు న్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు ఉన్నాయన్న ఆయన సాగునీరు అందక పంటలు ఎండి పోయి రైతులు చావు అంచుల్లోకి వెళ్తున్నారని అవేదన చెందారు. గతంలో ఎంపీ,ఎమ్మెల్యేగా పనిచేసిన మల్లురవి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు.భారాస ఎంపీగా గెలిచి పార్టీ మారిన రాములు ఐదేళ్లలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నలు కేవలం ఆరు మాత్రమేనన్నారు. ఆయన కుమారుడిని బీజేపీ ఎంపీగా గెలిపిస్తే 600 ప్రశ్నలు అడుగగలడానని ఎద్దేవా చేశారు. అధికార పార్టీ నేతలు భారాస నాయ కులను ఎన్ని ప్రలోభాలు పెట్టినా, బెదిరింపులకు పాల్పడినా రానున్న లోక్ సభ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసిపార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలన్నారు.



సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,మాజీ మంత్రి

బీఆర్ఎస్ నేతలను భయభ్రాంతులకు గురి చేసి, కాంగ్రెస్ లో చేర్చుకుంటూ భారాసను ఖాళీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడమంటే తెలంగాణ ఉద్యమ కారులను అవమా నించడమే నన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహించి, ప్రతిపక్ష హెూదాలో ప్రజా సమస్యలపై ప్రభు త్వాన్ని నిలదీస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రకటించినా ఇంతవరకు అమలు కాలేదన్నారు.

రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీ

కాంగ్రెస్ నాయకులు అధికారం అండతో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు పాల్ప డుతున్నారని ఆరోపించారు. బెదిరింపులకు కార్య కర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్న ఆయన కార్యకర్తలపై పోలీసులు పెట్టే అక్రమ కేసు లపై అవసరమైతే నల్ల కోట్లు తొడుక్కొని కోర్టుల్లో వాదించేందుకు తాను, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. . సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ రజిని సాయి చంద్, పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, నాయకులు అభిలాశ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి,భీముడు పలువురు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కుంభకోణానికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి



వనపర్తి :మహిళా సంఘాలలో పొదుపు చేసుకున్న డబ్బును దుర్వినియోగం చేసి కుంభకోణానికి పాల్పడిన గ్రామ ఐక్య సంఘాల అధ్యక్షురాలుతో పాటు స్థానిక ఎంపిటిసి భర్త వెంకటయ్య నాయుడు లపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఐద్వా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా పరిధిలోని శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ ఐక్య మహిళా సంఘం అధ్యక్షురాలుతో పాటు ఆ గ్రామ ఎంపిటిసి భర్త అయినా వెంకటయ్య నాయుడు మహిళా సంఘాలకు సంబంధిం చిన డబ్బుల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు.పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి వేధింపులను తట్టుకోలేక ఈ మధ్యనే కలెక్టరుకు కూడా ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. మహిళా సంఘాలలో ఎంపీటీసీ భర్త పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా మహిళలను ఇష్టానుసారంగా దుర్భాషలాడటం వంటి చర్యలు దుర్మార్గమని, అలాంటి వారిపై జిల్లా కలెక్టర్ తో పాటు అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా పలుకుబడిని ఉపయోగిస్తూ మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం వారికి తగదని ఈ సందర్భంగా హెచ్చరించారు. మహిళా సంఘాల సభ్యుల ఫిర్యాదుతో స్పందించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ డి ఆర్ డి ఓ తో మాట్లాడి మూడు రోజుల్లో ఈ సమస్య పరిష్కరించాలని ఆదేశించారన్నారని గుర్తు చేశారు. కానీ ఈ సమస్యపై ఇప్పటికే పరిష్కారం చూపలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారుల సమక్షంలో కమిటీ వేసి తాటిపాములలో ఈ సమస్యను పరిష్కరించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వనపర్తి జిల్లా డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఉమ, సహాయ కార్యదర్శి సాయి లీల పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మున్సిపల్ చైర్మన్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం జిల్లా రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది .మున్సిపల్ కౌన్సిలర్లు మొత్తం 10 గురు ఉండగా అందులో ఆరుగురు కలెక్టర్ కు అవిశ్వాసం నోటీసు ఇచ్చారు అందులో సీపీఐ ఒకరు సీపీఐ(ఎం) ఒకరు ,బీజేపీ ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కౌన్సిలర్లు అవిశ్వాసం మద్దతు ఇస్తున్నారు .నేడు గురువారం అవిశ్వాసం పై ఓటింగ్ జరగనుంది. అవిశ్వాసం నెగ్గకుండా అధికార టీఆర్ఎస్ పార్టీ సీపీఐ(ఎం) ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.



మోడీ రెండు కోట్ల ఉద్యోగాల జాడ ఎక్కడ..?

- ఎన్నికలపైన ఉన్నశ్రద్ధ ఉద్యోగాల భర్తీపై ఎందుకు లేదు..?
- డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శివ వర్మ

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) కొల్లాపూర్ మండల మహాసభ సంఘం కార్యాలయంలో ఎన్.బాలు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శివవర్మ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య వైద్యం ఉపాధి వంటి విషయాలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్మడంలో మోడీకి ఉన్న శ్రద్ధ ఖాళీ పోస్టులను భర్తీ చేసే దాంట్లో లేదన్నారు. ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ నిరుద్యోగులపైన లేదన్నారు. మతం, కులాల పేరుతో కాలం గడుపుతూ ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే ఈ డ్రామాలన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు ఆశలను చిగురిస్తూ అనేక హామీలను ఇచ్చింది. కానీ నేడు ఆచరణలో పెట్టడంలో విఫలమైందన్నారు. డీఎస్సీ, టెట్ ఫీజులు పెంచి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. నిరుద్యోగుల హక్కుల సాధనకై యువత ఐక్య పురాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాస్ జిల్లా నాయకులు సలీం, కేవీపీఎస్ మండల కార్యదర్శి రాజు, నాయకులు జల్లాపురం సురేందర్, డీవైఎఫ్ఐ నాయకులు సత్యనారాయణ, సంజు, కార్తీక్, శివకుమార్, సాయి, ప్రసాద్, పవన్, రాము, మధు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : సీఐ



నవతెలంగాణ -కల్వకుర్తి

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కల్వకుర్తి సీఐ నాగార్జున హెచ్చరించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మంగళవారం రాత్రి స్థానిక ఎస్సై మాధవరెడ్డితో కలిసి వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వదిలేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున వాహనదారులు రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లడానికి వీలులేదన్నారు. ఎలాంటి పత్రాలు లేకుండా డబ్బులు తరలిస్తే వాటిని సీజ్ చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు. కల్వకుర్తి సర్కిల్ పరిధిలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సోషల్ మీడియాలో ఎవరైనా రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు నాయకులు, ప్రజలు, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో ప్రతిరోజు వాహనాల తనిఖీలు కొనసాగుతుందన్నారు.

'గేమ్యానాయక్ తండాను గ్రామ పంచాయతీగా గుర్తించాలి'



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని గేమ్యానాయక్ తండాను గ్రామపంచాయతీగా గుర్తించాలని కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివవర్మ మాట్లాడుతూ గత 50ఏళ్ల నుంచి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గేమ్యానాయక్ తండాను గ్రామపంచాయతీగా గుర్తించాలన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే ఈ పాలక ప్రభుత్వాలకు గమ్యానాయక్ తండా గుర్తొస్తుంది. తప్ప ఎన్నికల అయిపోయిన తర్వాత గిరిజనులను పట్టించుకోవట్లేదన్నారు. గత ప్రభుత్వం తాండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించినప్పుడు ఈ తండాని కేవలం రాజకీయ కక్షతోనే గ్రామపంచాయతీగా గుర్తించలేదన్నారు. తక్షణమే ఈ ప్రభుత్వం స్పందించి గెమ్యానాయక్ తండాను గ్రామ పంచాయతీగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎండి.సలీం, గేమ్యానాయక్ తండా శాఖ కార్యదర్శి బాలునాయక్, కేవీపీఎస్ మండల కార్యదర్శి బి.రాజు, నాయకులు మధు, నరేష్, రాజు, శివకుమార్, పవన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దేవాలయ పునర్నిర్మాణ పూజలు

నవతెలంగాణ- తెలకపల్లి



మండల పరిధిలోని పెద్దపల్లిలో కొలిచిన వారికి కొంగుబంగారంగా విలసిల్లుతున్న బుగ్గ వెంకటేశ్వర స్వామి పురాతన దేవాలయ పునర్ని నిర్మాణం ప్రత్యేక పూజలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. పూర్ణాహుతి పూజా కార్యక్రమంలో భాగంగా భక్తులు మహిళలు పెద్ద ఎత్తున స్వామివారికి బోనాలు, వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ యాత్ర



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రం అంబేద్కర్ కూడలి వద్ద రాజ్యాంగ యాత్రను నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నందు అంబేద్కర్‌కి పూలమాల వేసి రాజ్యాంగ రక్షణ యాత్రను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఎనపోతుల పర్వతాలు మాట్లాడుతూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మూల స్తంభాలుగా మన భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ రూపిస్తే మన దేశని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ మనం నిర్మించుకున్నాం. కానీ నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలో నీ మౌలిక సూత్రాల పునాదుల ధ్వంసం అవుతున్నాయి. 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని వరకు తెగించారు. కులాలు, మతాలు ఆధారంగా పరిపాలన కొనసాగించాలని భావిస్తున్నారు. మనిషిని మనిషిగా చూడకుండా చూస్తూ ఈ దేశ రక్షణ కవచమైన భారత రాజ్యాంగంపై గౌరవం లేకుండా వివరిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరును ప్రతి ఒక్కరం ఖండించాలని ఈ రాజ్యాంగ రక్షణ యాత్ర చేపట్టామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జై భీమ్ సైనిక దళ్ కో-కన్వీనర్ అసాది పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు వెన్న రాజు, బుట్టి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి చింత సత్తి, రాష్ట్ర యువజన కార్యదర్శి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాసులు, జిల్లా నాయకులు జగపతి, సామ నాగరాజు, ఝాన్సీ, మణెమ్మ భారతి, తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- కోడేరు

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) కోడేరు మండల నూతన కమిటీని ఆ సంఘం జిల్లా కార్యదర్శి శివవర్మ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా మాచినేనిపల్లి చంద్రశేఖర్, శివ శంకర వరప్రసాదులు ఎన్నికయ్యారు. మండల కార్యవర్గ సభ్యులు, మండల కమిటీ సభ్యులుగా 18 మందిని ఎన్నుకున్నారు. అంతకుముందు డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివవర్మ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి కోసం యువత ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. శాస్త్రీయ అవగాహన కోసం అన్యాయాలు, అక్రమాలను ఎదిరించడం కోసం డీవైఎఫ్ఐ పనిచేస్తుందని డీవైఎఫ్ఐలో సభ్యులుగా చేరి దేశ సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహతో పాటు కోడేరు, జనంపల్లి, పసుపుల, కొండ్రావుపల్లి, నర్సాయపల్లి తదితర గ్రామాల నుంచి యువకులు పాల్గొన్నారు.

ఈవీఎం యంత్రాలపై అవగాహన పొందాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్
- 3 నుండి 8 వరకు శిక్షణా తరగతులు

నవతెలంగాణ- కందనూలు

లోకసభ ఎన్నికలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని పోలింగ్ రోజున చేయాల్సిన విధులు, బాధ్యతలపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు, బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహిచారు. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచంపేట్, పీవో, ఏపీవోలకు శిక్షణా కార్యక్రమ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజున నిర్వహించే విధుల పట్ల, ఈవీఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలన్నారు. జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు సంబంధించి పీఓపీఓ సిబ్బంది మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో 2417మంది పాల్గొంటారన్నారు. పోలింగ్ ఏజెంట్లకు సీక్రెసి ఓటింగ్, పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంపై వారికి వివరించాలని, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలని, మాక్ పోలింగ్‌లో 50కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, రిజల్ట్ చూసిన తర్వాత ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేయాలని, అనంతరం అసలైన పోలింగుకు సన్నద్ధం కావాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, హ్యాండ్ బుక్‌లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఈవీఎం యంత్రాలలో క్లోజ్, రిజల్ట్స్, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్‌లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్‌పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షట్‌పై అవగాహన పొందాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం-7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, ఓటర్లకు అవసరమైన సహాయం అందించడానికి బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారు ఫారం-12ఏ, ఫారం-12 ద్వారా ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోస్టల్ బ్యాలెట్‌లు పొంది, ఖచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం పోలింగ్ సిబ్బంది ప్రకాశం అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన కొన్ని లోటు పాట్లను కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఈ శిక్షణలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, శిక్షణ నోడల్ అధికారి గోపాల్ నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



ఈవీఎంల మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి

పార్లమెంటు సాధారణ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం పూర్తి చేసి నియోజకవర్గాల వారీగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయింపులు పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఈవీఎంల నోడల్ అధికారి అదనపు కలెక్టర్ కె.సీతారామారావు నేతృత్వంలో ఈవీఎం గోదాంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి 4 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు కేటాయించాల్సి ఉన్న కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్ల మొదటి ర్యాండమైజెషన్ ప్రక్రియ గురించి అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరిస్తూ, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్‌పై పారదర్శకంగా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను ప్రతినిధులకు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ ర్యాండమైజేషన్ జాబితా ఆధారంగానే జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ శాసనసభ నియోజకవర్గాలకు కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లు కేటాయించడం జరుగుతుందని, ఆయా సెగ్మెంట్లలో స్ట్రాంగ్ రూమ్‌లలో కట్టుదిట్టమైన భద్రతా నడుమ వాటిని భద్రపరుస్తామన్నారు. నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 909 పోలింగ్ కేంద్రాలు ఉండగా,



ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం 25శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను రిజర్వ్‌లో ఉంచడం కోసం కేటాయిస్తున్నామని, 40శాతం వీవీ ప్యాట్‌లను రిజర్వ్‌లో ఉంచేలా అదనంగా కేటాయిస్తున్నామన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్‌కూ జిల్లా నుండే ఈవీఎంలు కేటాయిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలు గల ర్యాండమైజేషన్ జాబితా ప్రకారంగా కేటాయిస్తామన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను తూచ తప్పకుండ పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియను చేపడుతున్నామని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి

నవ తెలంగాణ-కందనూలు

రాబోయే పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ భూస్థాపితం అవుతుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సన్నాహ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కరువు కారణం కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ అంటుండు 800 పుస్తకాలు చదివి ఆయనకు మతి భ్రమించిందని ఎద్దేవ చేశారు. వానకాలం తర్వాత మేము అధికారంలోకి వచ్చినం. నీళ్ల లేకుండా రాయలసీమకు తరలించింది మీరు. పదేళ్లలో గుర్తురాని రైతులు ఇప్పుడు గుర్తొచ్చారా అని ప్రశ్నించారు. పదేళ్ల నుంచి నీవు ఎందుకు ఇవ్వలేదు పంట నష్టం. మీ ప్రభుత్వంలో కరువు, పిడుగు పడితే, పంట నష్టం ఇచ్చినట్లయితే నడి బజార్‌లో నేను ఏ శిక్షకైనా సిద్ధం అని సవాల్ విసిరారు. డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వలేదని గుర్తు చేశారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని, ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు. వచ్చే వానకాలం నుంచి పంటకు 500 బోనస్, రూ.15వేల రైతుబంధు, పంట నష్టం, రైతు బీమా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రైతుబంధు రాష్ట్రంలో 64 లక్షల రైతులకు గాను 60 లక్షల మందికి రూ.5500 కోట్లు ఇచ్చామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ రెండు సీట్లు గెలుస్తున్నా మని ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవిని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సరిత పాల్గొన్నారు.



పూర్తి పారదర్శకంగా జవాబు పత్రాలు మూల్యాంకనం చేయాలి

- డీఈఓ గోవిందరాజులు

నవతెలంగాణ- కందనూలు

పదో తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం బుధవారం ప్రారంభమైంది. లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో తొలిరోజు నిర్వహించిన మూల్యాంకనాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ 10 వరకు ఇది కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 1,53,753 సమాధాన పత్రాలు జిల్లాకు చేరాయని తొలిరోజు 4,864 జవాబు పత్రాల మూల్యాంకనం చేశామన్నారు. ఈ విధులకు 765మంది ఉపాధ్యాయులను నియమించామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని వసతులు కల్పించినట్లు డీఈవో తెలిపారు. మూల్యాంకనం నిర్వహించే ఉపాధ్యాయులకు పలు రకాల సూచనలు చేస్తూ విద్యార్థుల తప్పులు ఎత్తిచూపడం కాకుండా విద్యార్థి ఆలోచనను గుర్తించి మార్కులు కేటాయించాలన్నారు. మూల్యాంకనం సక్రమంగా చేయకుంటే ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోతారని గ్రహించాలన్నారు. రోజుకు ప్రతి ఉపాధ్యాయుడు 40 సమాధాన పత్రాలు దిద్దేలా విధులు కేటాయించామన్నారు. మూల్యాంకనం విధులకు హాజరుకాకుంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డీఈఓ హెచ్చరించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి పారదర్శకంగా జవాబు పత్రాలు మూల్యాంకనం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థికి ఎలాంటి నష్టం జరుగకుండా మూల్యాంకనం చేయాలన్నారు. అదేవిధంగా గురువారం సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు హాజరుకావాలని ఆదేశించారు. జిల్లా ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, డిప్యూటీ క్యాంప్ అధికారి కురుమయ్య, వనపర్తి జిల్లా ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి గణేష్, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ చంద్ర శేఖర్, సత్యనారాయణ రెడ్డి, సూపరిండెంట్ నాగేందర్, వెంకట్, శ్రీనివాస్ ఆచారి, సునీల్, సాయి, కృష్ణ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాండు, మూల్యాంకన కేంద్రంలో పర్యవేక్షించారు.

'ఉపాధి కూలీలకు వేసవి జాగ్రత్తలు'



నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని పాలెం గ్రామంలోని ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి కూలీలు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ సూచించారు. ఉపాధి హామీ కూలీలు ఉదయమే పనికి వెళ్లి మధ్యాహ్నం 12గంటల లోపల ఇంటికి లేదా చెట్ల నీడకు చేరుకోవాలని సూచించారు. ఈ వేసవిలో తెల్లని వదులైన దుస్తులు తరించాలని, తలపైన టోపీ లేదా టవల్ చుట్టుకొని తరచూ నీరు తాగుతూ ఉండాలన్నారు. ఎవరికైనా వడదెబ్బ కలిగినట్టు అనిపిస్తే ఉండే లక్షణాలు గురించి వివరించారు. ముఖ్యంగా తలనొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, జ్వరం, కడుపులో నొప్పి, శ్వాస ఎక్కువగా తీసుకోవడం, బీపీ తగ్గిపోవడం లక్షణాలు కనిపిస్తే వెంటనే 108 వాహనానికి సమాచారం అందించి ఆస్పత్రికి వెళ్లినచో ప్రాణాలు కాపాడటానికి వీలవుతుందని సూచించారు. అదేవిధంగా వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే చల్లని గుడ్డతో నుదుటిపై తూడ్చాలి. ఒక లీటర్ నీటిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు మొత్తం కలిపి తాగించాలి. ఈ ఎండాకాలంలో ముఖ్యంగా వాటర్ మిలన్, ఖరీబుజ్జ, దానిమ్మ జామ, అరటి పండ్లను ఎక్కువగా తీసుకోవాలని, కొబ్బరి బోండాలు, మజ్జిగ ఎక్కువగా తాగాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు ఎప్పుడైనా అవసరం ఉంటే స్థానిక వైద్య సిబ్బంది వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు వాంతులు, విరేచనాలకు, జ్వరానికి సంబంధించిన ప్రాథమిక చికిత్స అందించడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప, గ్రామపంచాయతీ ఈవో చిన్న బీరయ్య, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఏఎన్ఎం గజవర్ధనమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ అబేదాబేగం, గ్రామపంచాయతీ వెంకటేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ మల్లు రవిని గెలిపించండి

- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డా.జి.చెన్నయ్య

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని స్థానిక సింగిల్విండో కార్యాలయంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ



నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి దళిత బహుజనలంతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని, ఎన్నో సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ, పెన్షన్లు అందించిన పార్టీ అని కొనియాడారు. అందుకు కారణం కాంగ్రెస్ పార్టీలో మాలలు మొదటి నుంచి ఒకే పార్టీని నమ్ముకుని పనిచేస్తూ దళితుల అభివృద్ధి కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందుకు నాగర్‌కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి ఓటు వేసి గెలిపించినట్లయితే నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర పాలనలో ఉన్న బిజెపి పార్టీకి దమ్ముంటే, చేతనైతే ఎస్సీ రిజర్వేషన్లు పెంచాలని, ఆ విధంగానే బీసీ కుల గణన చేయాలని, మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగిలి కృష్ణ, జిల్లా అధ్యక్షుడు తంబాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు చింత రవి, జిల్లా నాయకులు శంకర్, అంజని కుమార్, నరేందర్ పాల్గొన్నారు.

కోచింగ్ ఫీజు 40శాతం తగ్గించాలని వినతి

తిమ్మాజిపేట : హైదరాబాదులోని శ్రీ చైతన్య కాలేజీలో డాక్టర్, ఇంజనీర్ కోచింగ్ ఫీజులు 40శాతం తగ్గించలని జోగులాంబ గద్వాల జోనల్ అధ్యక్షులు గిద్ద విజయ్‌కుమార్ స్వేరో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రటరీగా ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ పేద విద్యార్థులకు దాదాపు 1100మంది విద్యార్థులకు ఉచిత కోచింగ్ ద్వారా డాక్టర్లను, ఇంజనీర్లను తయారు చేశారన్నారు. ఇప్పుడున్న సెక్రటరీలు గురుకులాల విద్యార్థులపై పట్టింపు లేదన్నారు. స్వేరోస్ నెట్‌వర్క్‌తో పేద విద్యార్థులకు ప్రైవేటు కోచింగ్ సెంటర్ శ్రీ చైతన్య విద్యా సంస్థ హెడ్ ఆఫీస్ మాదాపూర్‌కి వెళ్లి రాష్ట్రంలో స్పెషల్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అనే గురుకుల విద్యార్థులు 90శాతం మార్కులు సాధించిన విద్యార్థులను కోచింగ్ సెంటర్లో పేద విద్యార్థులకు 40శాతం ఫీజు తగ్గింపు చేయాలని వినతిపత్రం అందించామని వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.



పట్టపగలు వెలుగుతున్న వీధిలైట్లు

నవతెలంగాణ- కందనూలు

గత కొన్ని రోజులుగా జిల్లా కేంద్రంలో పగలే వెన్నెల పట్టించుకోని మున్సిపల్ అధికారులు ప్రజాధనం వృధా అవుతుందని తీవ్ర ఆవేదన గురవుతున్న పట్టణ ప్రజలు జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యానగర్ కాలనీ, టీచర్స్ కాలనీ, నల్లవెల్లి రోడ్డు ఏపీజీవీబీ బ్యాంకు నుంచి నల్లవెల్లి రోడ్డు ఐఎంటీ స్కూల్ వరకు రోడ్డుకు ఇరువైపులా పట్టపగలు విద్యుత్ దీపాలు వెలుగుతున్న మున్సిపాలిటీ సిబ్బంది పట్టించుకోవడంలేదని పట్టణవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని వట్టిపల్లి తాండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమతోటి విద్యార్థులకు బోధన చేశారు. స్వయం పరిపాలనలో ఉత్తమంగా బోధన చేసిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. డీఈఓగా ఎం.సాయి, ఎంఈఓగా కె.వరుణ్, ప్రధానోపాధ్యాయులుగా ఎం.అమృత మరో 7మంది విద్యార్థి ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.కవిత, జైపాల్, అనూష, సునీల్ కుమార్, శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రిన్సిపల్ భినందనలు

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు సైనిక్ స్కూల్‌కు, సీఓఈ గౌల్‌దొడ్డి ప్రతిపా కళాశాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ అకుల్ తెలిపారు. సీఓఈ చిలుకూరి గౌల్‌దొడ్డి ప్రతిభ కళాశాలకు ఎంపీసీ నుండి ఇద్దరు బైపీసీ నుండి ఒకరు ఎంపికైనరని, అలాగే కరీంనగర్ సైనిక్ స్కూల్‌కు నలుగురు విద్యార్థులు కే.తరుణ్, బి.వరుణ్ బి.రాజు జి.ఉమేష్ చంద్ర ఎన్నికైనట్లు, వీరిని శారీరిక దురత్నం కోసం ప్రయత్నిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. అలాగే సైనిక్ స్కూల్‌కు, గౌల్‌దొడ్డి ప్రతిభ కళాశాలకు ఎన్నికైన విద్యార్థులను ప్రిన్సిపల్, కళాశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపీడీవోకు జీపీ కార్మికుల వినతి పత్రం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం ఎంపీడీవో నాగేంద్రంకు, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్‌కు జీతాలు ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేసినట్లు మండల గ్రామ పంచాయతీ కార్మిక యూనియన్ అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్యలు గ్రామపంచాయతీ కార్మికులు వినతి పత్రాన్ని అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినెల గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వాలని గత కొన్ని నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని, జీతాలు దీని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. సకాలంలో, పండుగ వేళల్లో ఎప్పుడు జీతాలు ఇవ్వడం లేదని, పండుగ పూట పస్తులే ఉంటున్నామని, గతంలో ప్రతి పండుగ కూడా ఉన్నామని కనీసం ఈ ఉగాది పండుగకు పస్తులు ఉండకుండా జీతాలు ఇవ్వాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే జీతాలు ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎదుటపల్లి రవి, ఎదురపల్లి రాజేందర్, మద్దిలేటి, జి.రాముడు, తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి



ఉండవల్లి:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు పనుల దగ్గర అన్ని వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు అన్నారు. బుధవారం మానవపాడు మండల పరిధిలోని పల్లెపాడు, నారాయణపురం, చెన్నుపాడు గ్రామాల్లో ఉపాధి పనులను తనిఖీ చేశారు. సంబంధిత కూలీలందరూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలు ఉదయం ఆరు గంటల నుంచి 11:30 గంటల వరకు సాయంత్రం వేళ్లలో నాలుగు గంటల నుంచి 6 గంటల వరకు పన్నుల్లో పాల్గొనవలసిందిగా వారు తెలిపారు. 60 రోజుల్లో జాబ్ కార్డు ద్వారా కుటుంబానికి ఇద్దరు లేక ముగ్గురు చొప్పున పనిచేస్తూ వందరోజులు పూజ చేస్తూ అన్ని సంబంధించిన రోజుకు గరిష్ట వేతనంపై అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఏ రెండు నెలల కాలంలో జాబ్ కార్డు కుటుంబానికి 30 వేల రూపాయలు ఆదాయం పొందేటట్లు పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజిరెడ్డి, ఏపీవో విజయశంకర్ ,ఏపీఎం భీమన్న, టెక్నికల్ అసిస్టెంట్లు కేశవులు, మాధవ ,రమేష్ ఐకెవి, సీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల సమస్యలు పరిష్కరించండి :యూటిఎఫ్



జోగులాంబ గద్వాల :పార్లమెంట్ ఎన్నికల విధుల సమస్యలను పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ బి ఎం సంతోష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా జిల్లా ప్రధాన కార్య దర్శి గోపాల్ మాట్లాడుతూ ప్రతి 800 మందికి ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని 800 మంది ఓటర్లు దాటిన పోలింగ్ స్టేషన్‌కు అదనంగా పోలింగ్ అధికారిని కేటాయించాలన్నారు.గర్భిణీ స్త్రీలు,పాలిచ్చే తల్లులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు,శారీరకంగా వైకల్యం గలవారు,ఆరు నెలల్లోపు పదవి విరమణ చేసేవారికి ఎన్నికల విధుల మినాయింపు కల్పించాలన్నారు.అన్ని పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి ఆహారం ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు.మే 13న రాత్రి రిసెప్షన్ సెంటర్ నుండి పోలింగ్ సిబ్బంది వారి నివాస స్థలాలకు చేరుటకు రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. చక్రధర్, చంద్రకాంత్, వెంకటరమణ, రవికుమార్ పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాడ్ యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఈవీఎం, వివి ప్యాట్ యంత్రాల ర్యాండ మైజేషన్ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ &ఎన్నికల అధికారి బి. యం. సంతోష్ అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రామచందర్ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామన్నారు. జిల్లాలోని గద్వాల, అలంపూర్ నియోజక వర్గాలలో గల 594 పోలింగ్ కేంద్రాలకు ఆన్ లైన్ ద్వారా ఈవీయంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు.



జిల్లాలో ఉన్న గద్వాల నియోజకవర్గం పరిధిలో 378 కంట్రోల్ యూనిట్లు, 378 బ్యాలెట్ యూనిట్లు, 424 వీవీ ప్యాట్ లు కేటాయించగా, అలంపూర్ నియోజకవర్గానికి 363 కంట్రోల్ యూనిట్ లు, 363 బ్యాలెట్ యూనిట్లు, 407 వివి ప్యాట్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్‌లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిం దన్నారు. మొత్తం 741 సియు లు, 741 బియులు, 831 వివి ప్యాట్ లు కేటాయి ంచడం జరిగింది. జిల్లాలో ప్రస్తుతం 778 బ్యాలెట్ యూ నిట్లు, 751 కంట్రోల్ యూనిట్లు, 882 వీవీ ప్యాట్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. మొదటి ర్యాండమైజేషన్ కు సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు నరేష్, గద్వాల తహసిల్దార్ వెంకటేశ్వర్లు, అలంపూర్ తహసిల్దార్ మంజుల రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత



నవ తెలంగాణ - క్రిష్ణా

మండలంలోని గుడెబల్లూర్ గ్రామ రాష్ట్ర సరిహద్దున ఉన్న చెక్ పోస్ట్ వద్ద కేంద్ర సాయిధ బలగాల మరియు పోలీసుల వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎన్నికల నిబంధనలకు మించి నగదు తరలిస్తుండటంతో స్వాధీనం చేసుకున్నట్లు కృష్ణ ఎస్ఐ షేక్ మహమ్మద్ నవీన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఎన్నికల విధుల్లో భాగంగా బుధవారం రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా రాయచూర్ పట్టణానికి చెందిన అశ్వరుద్దీన్ అనే వ్యక్తి కారులో తరలిస్తున్న రూ.2 లక్షల 92 వేల 5వందల రూపాయలను గుర్తించినట్లు తెలిపారు. అయితే నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలూ చూపకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదన్నారు. ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. దీనిపైడం అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రీవియన్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

తాగునీటి సమస్యలు రానివ్వద్దు

- ఇబ్బందులైతే బోర్ల దగ్గర తీసుకురండి
- స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జున్



నవతెలంగాణ - మదనాపురం

గ్రామాలలో తాగునీటి సమస్యలు రానివ్వద్దని మండల స్పెషల్ ఆఫీసర్, వనపర్తి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి మల్లిఖార్జున్ అన్నారు.మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో బుధవారం నాడు నీటి సమస్యలపై పలు వివరాలను స్థానిక మండల అధికారులను వివరించారు.ఎండకాలం ఉన్నందున ఇంటింటికి వచ్చే నీరు నల్లాల ద్వారా అందకపోతే వ్యవసాయ బోర్లను రైతుల దగ్గర నుండి కిరాయికి తీసుకొని నీటి కొరతను తీర్చాలని సూచించారు.ప్రజలు నీటిని పొదుపుగా వాడాలన్నారు.ఇండ్ల దగ్గర ఉన్న నల్లాలకు ఆన్,ఆఫ్‌లు బిగించుకోవాలని వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీఓ పుష్పమిత్ర భగీరథ ఏఈశివానంద్, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ చిట్ల శ్రీనివాసులు, నాయకులు ప్రవీణ్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి విక్రమ్ గౌడ్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఇటుక బట్టి కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలి



- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ - వనపర్తి

జిల్లాలో ఇటుక బట్టి కేంద్రాలలో పనిచేసే పిల్లలకు వారి తల్లులకు పోషకాహారం అందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ, విద్య, మరియు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇటుక బట్టి కేంద్రాలలో పనిచేస్తున్న తల్లులు, గర్భిణీ లు, బాలింతలు, పిల్లలకు పోషకాహారం అందించాలని ఆదేశించారు. అదేవిధంగా, అక్కడ ఉండే పిల్లలు చదువుకు దూరం కాకుండా, ప్రత్యేకంగా టీచర్ ను పెట్టి వారికి చదువు చెప్పించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పిల్లలకి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హెల్త్ చెకప్ చేయాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి బాయి, వైద్య ఆరోగ్య శాఖ (ఎ వో) శ్రీనివాసులు, సీ డీ పి వో లు, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన హెడ్మాస్టర్‌గా సి వెంకటేశ్వర్‌రావు



పెంట్లవెల్లి :పెంట్లవెల్లి మండలంలో బుధవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నూతన ప్రధానోపాధ్యాయులుగా సి.వెంకటేశ్వరరావు బాధ్యతలు తీసుకున్నారు.గతంలో ప్రధాన ఉపాధ్యాయులుగా పని చేసినటువంటి బలరామకృష్ణ గారు పదవి విరమణ కావడంతో సీనియర్ ఉపాధ్యాయులు అయినటువంటి వెంకటేశ్వర్ రావును ఎఫ్ఏసి హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువా పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ గతంలో ప్రధానోపాధ్యాయులు పనిచేసినటువంటి బలరాముకృష్ణ కు సహకరించిన విధంగా అందరం కష్టపడి విద్యార్థులకు నాణ్యమైనటువంటి విద్యను అందించాలన్నారు.వారి తల్లిదండ్రుల యొక్క ఆదరాభిమానాలను మనమందరం పొందాలని ఆయన అన్నారు.కార్యక్రమంలో రిటైర్ ప్రధాన ఉపాధ్యాయులు బలరామ కృష్ణారావు, ఉపాధ్యాయులు ఆర్యాల అర్జున్ గౌడ్, నరసింహ, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, స్వప్న ,ప్రభావతి, హైమావతి కురుమూర్తి రామకృష్ణ సిఆర్పి తదితరులు పాల్గొన్నారు.

ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి
- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఎండలో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావద్దని ప్రజలకు తెలిపారు. ఎండాకాలంలో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలన్నారు. ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్, టీ, కాఫీ, సాఫ్ట్ కూల్ డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులు ధరించాలని, బయటికి వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీని ధరించాలని, ద్విచక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదన్నారు. సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరుచూ నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి చికిత్స అవసరమైన మందులు పొందాలని అన్నారు. ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ అవసరమైన అన్ని రకాల మందులు ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి sms, emails ద్వారా గాని,whatsApp,twitter ద్వారా వచ్చే blue కలర్ లింక్స్ ను క్లిక్ చేసి సైబర్ నేరాళ్ల చేతికి చిక్కొద్దని, బ్యాంక్ అధికారులు ఎవరు కూడ ఆకౌంట్, OTPవివరాలను గ్రహించాలన్నారు.డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పడాలని, సైబర్ మోసం జరిగిన వెంటనే స్పందించి 1930 కి కాల్ చేస్తే మోసపోయిన డబ్బు సైబర్ నేరాళ్ల చేతికి పోకుండా ఫ్రీజ్ చేయవచ్చు,NCRP portal (www. cybercrime. gov.in)లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారని సైబర్ క్రైమ్ డీఎస్పీ పి. సత్తయ్య తెలిపారు.బుధవారం జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు సైబర్ జాగృతి దివస్ సందర్భంగా డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ బ్యూరో ఆధ్వర్యంలో జిల్లా ఏరియా హాస్పిటల్‌లోని వైద్య సిబ్బందికి సైబర్ నేరాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీఎస్పీ శ్రీ పి.సత్తయ్య , జిల్లా పోలీస్ కార్యాలయ సైబర్ సెల్ ఎస్సై రాజు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. డబ్బు పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ముఖ్యంగా బ్యాంక్ అధికారులు ఎవరు కూడా ఫోన్ చేసి %ఆధా% వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలన్నారు.బ్యాంక్ వారు ఎలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని గ్రహించాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్ళి నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రజలు గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దన్నారు. అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో శామ కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని ప్రజలకు సూచించారు.సైబర్ క్రైమ్ సెల్ ఇన్‌స్పెక్టర్ రాజు మాట్లాడుతూ సైబర్ నేరాగాళ్ళు కొత్త కొత్త ఆలోచనలతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఆన్లైన్ లో తక్కువ రేటుకు విలువైన వస్తువులు వస్తాయంటే నమ్మి సైబర్ నేరాలకు గురి కావద్దని,అలాగే మీకు లాటరీ వచ్చిందని, మీ డబ్బు డబుల్ అవుతుందని మెసేజ్ లు వస్తే స్పందించవద్దని, కొన్ని లక్షల లాటరీ తాకిందని అని పంపినారని కొత్త రకమైన సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని, వెంటనే సైబర్ నేరాలకు గురికావద్దని సూచించారు. ఏదైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి కాల్ చేస్తే మోసపోయిన డబ్బు సైబర్ నేరాగాళ్ళ చేతికి పోకుండా ఫ్రీజ్ చేయవచ్చు,NCRP portal (www.cybercrime.gov.in)లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్ కుమార్, డాక్టర్ ఉషారాణి, సైబర్ సెల్ సిబ్బంది రమేష్ చారి, 50 మంది హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగల నమ్మక ద్రోహి మల్లికార్జున ఖర్గే

- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారి దిష్టిబొమ్మ దహనం
- మాదిగలను అవమానించిన కాంగ్రెస్ పార్టీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తాం

నవ తెలంగాణ- కందనూలు

పార్లమెంట్ సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాలతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలోని విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ గూడ విజయ్ మాదిగ మాట్లాడుతూ పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉండే రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని, మల్లికార్జున ఖర్గే మాలలకు భయపడి తన జాతీయ అధ్యక్ష పదవి సీటును కాపాడుకోవడం కోసం మాదిగలకు మాట వినకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. దళితుల్లో 20శాతం గల్ల మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరుకొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన మల్లికార్జున ఖర్గే దళితుల్లో 75శాతం గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వలేదన్నారు. కేవలం తన మాల కులానికి చెందిన వ్యక్తి కావడం తన కులాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశం తో తన కులస్తులైన మాలలకు 2సీట్లు ఇచ్చినారు. తెలంగాణ లో ఐదు శాతం జనాభా కలిగిన రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటాయించుకున్న 12 శాతం జనాభా గల మాదిగలకు ఒక్క సీటు ఇవ్వకుండా ద్రోహం చేశారన్నారు. మాదిగల ఉద్యమంతోనే నేను ఈ స్థాయికి ఎదిగినవని ,నా సొంత కులం నన్ను వద్దించుకోవోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో వెన్నంటి ఉన్నారని తెలిపారు. అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలను ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డాడని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలందరూ ఏకమవుతామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ ఎ ఎస్ పి. బొనాసి రాములు, నల్లగంటి నాగన్న,భీమ్ రాజ్, బానాసి రాజు, అధిరాల వెంకటయ్య జాంపల్లి, నరేందర్, భాస్కర్, రాజు, కావలి చంద్రయ్య పాల్గొన్నారు.



మాదిగలకు రేవంత్ రెడ్డి మొండి చెయ్యి



నవతెలంగాణ - గట్టు

ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న మాదిగ ఆధ్వర్యంలో అంతరాష్ట్ర రహదారి దిగ్బంధం మాదిగలంతా ఓట్లు వేసి యంత్రాలు కాదు -తిరగబడితే ఏ రాజకీయ పార్టీ మనుగడలో ఉండవు ఖబర్దార్ రేవంత్ రెడ్డి ఇకనైనా బుద్ధి మార్చుకో - ఎస్సీ రిజర్వ్ స్థానాలలో మాదిగ అభ్యర్థులకు ఎంపీ టికెట్ కేటాయించి మాదిగల పట్ల చిత్తశుద్ధి చాటుకో గట్టు మండలంలోని తెలంగాణ కర్ణాటక అంతరాష్ట్ర రహదారి బల్గెర చౌరస్తాలో బుధవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం గట్టు మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నిరసనగా అంతరాష్ట్ర రహదారిపై సుమారు గంటపాటు బస్సులను ఆపి పూర్తిగా దిగ్బంధం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న మాదిగ,ఎమ్మెస్పీ జిల్లా సీనియర్ నాయకులు మిట్టదొడ్డి ఇమ్మనేలు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్ మాదిగ మాట్లాడుతూ.....ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల పట్ల చేస్తున్న మోసాలకు నిరసనగా అంతరాష్ట్ర రోడ్డును దిగ్బంధం చేశామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎంపీ మూడు స్థానాలలో మాదిగ అభ్యర్థులకు కేటాయించకుండా మాల అభ్యర్థులకు కేటాయించడం అంటే మాదిగలను మోసం చేయడమే అని అన్నారు.ఇకనైనా మాదిగల పట్ల సీఎం రేవంత్ రెడ్డి వైఖరి మార్చుకోవాలన్నారు.లేదంటే కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనియ్యబోమన్నారు.ఈ కార్యక్రమంలో బండారి డేవిడ్ తూము జిల్లా కో కన్వీనర్,మిట్ట దొడ్డి ఇమ్మనియేలు ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు ముఖ్యఅతిథి జిల్లా సీనియర్ నాయకులు నరసింహులు .శామెల్ బలిగెరా మాజీ సర్పంచ్ ఆరిగిద్ద తిమ్మప్ప, అరిగిద్ద గ్రామ అధ్యక్షులు,ఐందవాసి భీమన్న గట్టు మండల నాయకులు సోమ సుదర్శన్ యేసు యోహాను ఆజయ్ రాజేష్ బజారి యల్లాగ్గాల దానియేలు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులైనా ఆరని మంటలు

- పెబ్బేరు అగ్ని ప్రమాద ఘటన
- కొనసాగుతున్న సహాయక చర్యలు



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములో అగ్ని ప్రమాద ఘటనలో మూడు రోజులైనా మంటలు ఆరడం లేదు. ఫైర్ ఇంజన్, రెవెన్యూ అధికారులు సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. కాలిపోయిన గన్నీ బ్యాగులను గోదాముల్లో నుంచి జేసీబీలతో బయటకు తీస్తున్నారు.మరోవైపు ఫైరింజన్లు వాటర్ ట్యాంకర్లతో మంటలను ఆర్పే పనులు చేస్తున్నారు. అగ్ని ప్రమాదంలో భారీ నష్టానికి కారకులెవరో విచారణలో తేలాల్సి ఉంది. ఇప్పటికే మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి,ప్రజాకవి సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రమాద స్థలాలను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ , అధికారులు ప్రమాద స్థలాన్ని పర్యవేక్షించారు. బుధవారం తహసీల్దార్ లక్ష్మీ రెవెన్యూ సిబ్బంది మంటలను ఆర్పే ప్రక్రియలో ఉన్నారు. ఏపిసీసీ కోఆర్డినేటర్ బి ఆదిత్య రెడ్డి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

ఛత్రపతి శివాజీ ఆదర్శప్రాయుడు..



ఊరుకొండ :ఛత్రపతి శివాజీ స్త్రీల పట్ల అత్యంత గౌరవం కలిగిన పోరాట వీరుడు ఆదర్శప్రాయుడు అని..ప్రతి ఒక్కరు ఛత్రపతి శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఊరుకొండ పేట మాజీ సర్పంచ్ దండ్యోర్ అనిత నాగేష్ అన్నారు. బుధవారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శివాజీ చౌక్ వద్దగల ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దండ్యోర్ అనిత నాగేష్ మాట్లాడుతూ మొఘలులు గోల్కొండ నవాబులు బీజాపూర్ సుల్తానులను గడగడలాడించిన మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా ఆయన పోరాట పటిమను వీరత్వానికి జోహార్లు అర్పించి విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు రేవని శ్రీనివాస్, రామాంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, ఆంజనేయులు మాన్, బండి శీను, రాము, శివ, హరీష్, గణేశ్ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కనీస సౌకర్యం కరువు : సీఐటీయూ

నవ తెలంగాణ - ఊట్కూర్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలు కరువైపోయాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.వెంకట్రాంరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిప్రస్‌పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పని కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పని ప్రదేశంలో తాగునీటి సౌకర్యం నీడ కొరకు టెంట్ సదుపాయం లేదని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఆరువారాలుగా పనిచేస్తున్న కూలీలకు చేసిన పనికి డబ్బులు ఇవ్వటం లేదని ఆరోపించారు. పనిచేసిన వాటికి సకాలంలో డబ్బులు అందలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. చేసిన పనికి కూలీలకు సకాలంలో డబ్బులు అందకపోవటం వారి కుటుంబాలు గడవడం ఎలా అని ప్రశ్నించారు. వేసవికాలం ఉండడంతో పని ప్రదేశంలో టెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రథమ చికిత్సలో భాగంగా వైద్య కిట్స్ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి పని కూలీలకు వరం లాంటిదని ఉపాధి హామీ పథకాన్ని పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ దృష్టికి వచ్చిన ఉపాధి కూలీల సమస్యలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే



నవతెలంగాణ - మక్తల్

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో కాలేజీ రూట్‌లో ఉన్న షరీఫ మసీదులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏ.రవికుమార్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను పై రాయితీ

నవ తెలంగాణ - నారాయణపేట రూరల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏప్రిల్ 30వ తేదీ వరకు ఇంటి పన్నులు చెల్లించిన వారికి 5శాతం రాయితీ కల్పిస్తున్నట్లు నారాయణ పేట మున్సిపల్ కమిషనర్ సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి పట్టణ ప్రజలు ఇంటి పన్నులు, నల్లా బిల్లులు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆస్తి పన్ను నల్ల బిల్లులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు అడ్వర్టైజ్మెంట్ ఫీజులు సంబంధిత బిల్లు కలెక్టర్ కార్యాలయంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సునీత కోరారు.

రంజాన్ పండుగ కిట్లు పంపిణీ

నవ తెలంగాణ - ఊట్కూర్



బైతుల్ మాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాబోయే రంజాన్ పండగ సందర్భంగా 50 మందికి నిత్యవసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మక్బూల్ పాషా, ఉపాధ్యక్షులు ఎస్ఎం.షకీల్, సభ్యులు గని, షఫీ, స్థానికులు ఖుర్షీద్ సాహబ్, అన్వర్, పొర్ల రహీం, ఇబ్రహీం సాబ్, మహబూబ్, మునీర్ సహాబ్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి



నవ తెలంగాణ - నారాయణపేట రూరల్

దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా బీసీ అభివృద్ధి కార్యాలయం నారాయణ్ పేట్ నందు జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి, సివిల్ సప్లై అధికారి సుదర్శన్, ఈడీఎస్‌సీ కార్పొరేషన్ హరినాథ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య నిరంకుశ పాలన నుండి స్వేచ్ఛ వాయువులు పేల్చేందుకు చేసిన ఉద్యమ స్ఫూర్తినీ, వారి త్యాగాన్ని కొనియాడారు.

ఊట్కూర్ : మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం దొడ్డి కొమరయ్య చిత్రపటాని పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ ప్రీ స్కూల్‌ను తనిఖీ



నవ తెలంగాణ-నారాయణపేట రూరల్

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో గల అంగన్వాడీ ప్రీ స్కూల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రీ స్కూల్‌లో తరగతి గదులను పరిశీలించారు. ప్రీ స్కూల్ పరిసరాలతో పాటు వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్కూల్ లో విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూడాలని సూచించారు. చిన్నారులకు పౌష్టికాహారాన్ని సకాలంలో అందజేయాలని అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. విద్యా బోధన హాజరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వేసవి ఉన్నందున పిల్లలను వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి అంగన్వాడీ టీచర్లకు ఆయన సూచించారు.

6న ఉపాధి కూలీల కలెక్టరేట్ ధర్నా

- ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లుల చెల్లించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప

నవ తెలంగాణ - నారాయణపేట రూరల్

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏప్రిల్ 6న జరుగు కాలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ముస్తాపేట్ ఉపాధి హామిలో ఒండ్రు మట్టి పని చేస్తున్న కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఉపాధి కులి డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీల కొలతలకు సంబంధం లేకుండా 600 రూపాయల కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో నీడ కోసం ప్రభుత్వం టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాలప్ప, డీవైఎఫ్ఐ నాయకులు భింషన్, అంజప్ప, గోవింద్, బాలప్ప, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప 6 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ పథకం బిల్లులను కూలిలకు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప ప్రభుత్వాన్ని కోరారు. ఏప్రిల్ 6న నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా ఉంటుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప తెలిపారు. మంగళవారం నారాయణపేట మండల పరిధిలోని పేరపల్ల గ్రామం శివారులో పనిచేస్తున్న ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. పని ప్రదేశాలలో మంచి నీరు, టెంట్, ప్రాథమిక చికిత్స వైద్య కిట్టు తదితర కనీస సౌకర్యాలు అధికారులు కల్పించకపోవడం విడ్డూరమని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని, కొలతలతో సంబంధం లేకుండా చెల్లించాలని, సంవత్సరంలో 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గడ్డపారా, పావడ, గంప తదితర పనిముట్లు ఇవ్వడములేదని, కూలీలకు పనిముట్లు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం, తదితరులు పాల్గొన్నారు.



మండల సమావేశానికి సమస్యల స్వాగతం



నవ తెలంగాణ - ఊట్కూర్

నేడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే మండల సర్వసభ్య సమావేశానికి మండలంలోని సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి సంవత్సరాల తరబడి సమస్యలు పరిష్కారం కావడంలో వెనుకబడిపోయాయని మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో జరుగుతున్నాయి కానీ మండల పరిధిలోని కొల్లూరు గేట్ నుండి పల్లి గ్రామ సమీపము వరకు మక్తల్ నారాయణ పే ట ప్రధాన రహదారి గుంతల మాయమై సంవత్సరాలు గడుపుతున్న నేటి వరకు గుద్దల మయంగా రహదారి మారింది అలాగే మండల కేంద్రమైన ఉట్కూరు లో అంబేద్కర్ చౌరస్తాలో చెట్ల కిందనే డబ్బుల చాటున ప్రయాణికులు నిలబడి బస్సు కోసం ఎదురుచూసి బస్సులు ప్రయాణం చేసే పరిస్థితి నెలకొన్నది చెక్ పోస్ట్ దగ్గర ఉన్న ఆర్టీసీ బస్టాండ్ బస్టాండ్ నిరుపయోగంగా మారింది మండలంలో దాదాపు 44 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి మండలంలో ప్రైమరీ వెటర్నరీ సెంటర్లు రెండు ఉన్నాయి. వాటిలో మండల కేంద్రమైన ఊట్కూరులో ఉన్న ప్రైమరీ వెటర్నరీ సెంటర్ లో ఇన్చార్జి డాక్టర్ తో కొన సాగుతుంది మరోపక్క మండల పరిధిలోని చిన్న పోర్ల గ్రామంలోని ప్రైమరీ వెటర్నరీ సెంటర్ లో గత రెండు సంవత్సరాల నుండి డాక్టర్ పోస్టు ఖాళీగా ఉంది అలాగే పశు వైద్య సబ్ సెంటర్లు వైద్య సిబ్బంది కొరత ఏర్పడింది జాతీయ గ్రామీణ ఉపాధి పనిలో పనిచేసిన కూలీలకు సకాలంలో డబ్బులు అందటం లేదని ఆరోపణాలు ఉన్నాయి మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో గత నాలుగు సంవత్సరాలు నుండి ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ డిప్యూటేషన్ పై వెళ్లడంతో ఫార్మసిస్టుతో ఆసుపత్రి కొనసాగుతుంది దీనితో ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య తగ్గిపోయిందని ప్రజలు పేర్కొంటున్నారు మండలంలోని గ్రామాలలో మద్యం అమ్మకాలు ఇప్పటికే ఇంకా కొనసాగుతున్నట్లు మండల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మండల సర్వసభ్య సమావేశంలో వచ్చిన సమస్యలతో పాటు ఈ సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు



బీఆర్ఎస్‌కు బిగ్ షాక్...

- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవ తెలంగాణ - క్రిష్ణా

కృష్ణ మండల బీఆర్ఎస్ పార్టీ నేతలు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీకి బిగ్ షాకిచ్చారు. క్రిష్ణ మండల ఎంపీపీ పూర్ణిమ పాటిల్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు విజయప్ప గౌడ, చేగుంట ఎంపీటీసీ శారద నాగప్ప, కృష్ణ మాజీ సర్పంచ్ మహదేవ్, రాధా, ఇతర గ్రామాలకు చెందిన నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి, మొత్తం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్సేనని ఆ పార్టీకి మద్దతు నిచ్చి మండల అభివృద్ధి కొరకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. అదే సందర్భంలో ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి అధిక ఎంపీ సీట్లను గెలిపించుకొని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్‌ను తెలంగాణలోని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సైనికుల్లాగా పనిచేసే మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పాలమూరు అభివృద్ధి కావాలంటే యువతకే పట్టం కట్టాలి



నవతెలంగాణ - మక్తల్

పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు పరిధిలో ఇప్పటివరకు గెలిచిన ఏ జాతీయ పార్టీ కూడా ఏడు నియోజకవర్గాల్లో ఉన్న యువతకు ఎలాంటి ఉపాధి మార్గాలు చూపలేదని ఆయన అన్నారు. ఉమ్మడి పార్లమెంటు యువతను మోసం చేస్తూ రాజకీయ నాయకులు పబ్బం గడుపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ ఇప్పటివరకు ఏ నియోజకవర్గంలో ఏ యువతకు ఉపాధి కల్పించారో వారు చెప్పాలని డిమాండ్ చేశారు. వాళ్ల అవసరం కోసం ఇప్పుడు పార్లమెంటు పరిధిలో వచ్చి పచ్చి అబద్ధాల మేనిఫెస్టో బయటపెట్టి మరోసారి పాలమూరు పార్లమెంటు యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్నది కదా ఎందుకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉండి వరకు వంద రోజుల పరిపాలన పూర్తి చేసుకున్న వారు చెప్పిన పేద ప్రజల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని వారు అన్నారు. యువతకు ఉపాధి కల్పించేలా ఏడు నియోజకవర్గాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగప్ప, రిటైర్డ్ టీచర్ జనార్ధన్, శేఖర్ గౌడ్, వబన్న, బల్ల శివన్న, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే నెంబర్ 1లో కబ్జా భూమిని కాపాడాలి

- అఖిలపక్షం నాయకులు

నవతెలంగాణ- మరికల్

మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ -1 ప్రభుత్వ స్థలంలో మిగిలి ఉన్న 30 గుంటలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గత కొన్ని రోజులుగా అఖిలపక్షం నాయకులు ఆందోళన చేపట్టారు. వివాదాస్పద ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 30వ తేదీ శనివారం సర్వే నిర్వహించారు. అట్టి నిర్వహించిన సర్వేలో మిగిలి ఉన్న 26 గుంటల ప్రభుత్వ స్థలం తేలింది.ఇట్టి విషయంపై బుధవారం అఖిలపక్షం నాయకులు మరోసారి తహసీల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. స్పందించిన మరికల్ తహసీల్దార్ సునీత మాట్లాడుతూ 04 గుంటల భూమి, రెండు మూడు రోజుల్లో అక్రమ నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు అందజేసి, అక్రమ నిర్మాణాలను తొలగించి, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని అఖిలపక్షం నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరికల్ అఖిలపక్ష నాయకులు గొల్ల కృష్ణయ్య, గొల్ల రాజేష్, గొల్ల రాజు, బెలగంది వీరన్న, కాటేకొండ ఆంజనేయులు, ట్రైసన్ రఘు, ఎం వేణుగోపాల్, హరీష్ కుమార్ పాల్గొన్నారు.



ఐమాస్ట్ లైట్లను ప్రారంభం

నవ తెలంగాణ - క్రిష్ణా

కృష్ణ మండల పరిధిలోని గుడెబల్లూర్ గ్రామంలోని టై రోడ్డు వద్దా 167 జాతీయ రహదారిపై సెంట్రల్ ఐమాస్ట్ లైట్లను బుధవారం స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. టైరోడ్‌లో జాతీయ రహదారిపై నూతన హంగులతో కూడిన హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రతి గడపకి చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దాంట్లో భాగంగానే అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గుడెబల్లూర్ గ్రామంలో సైతం ఐమాస్ లైట్లను ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. చీకటిలో ఏ సందర్భంలో ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని స్థితిలో ఉన్నందున ఇక్కడ స్పీడ్ బ్రేకర్‌తో పాటు సూచిక బోర్డులను ఏర్పాటు చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, మెకానిక్ ఆంజనేయులు, కొంకల రామకృష్ణ, తమ్మప్ప, మెకానిక్ చంద్రు, ఉన్నారు.



వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజార్టితో గెలిపించాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ ఎమ్మెల్యే నివాసంలో జరిగిన మహబూబ్‌నగర్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మక్తల్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతు నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి అన్ని వర్గాల వారిని కలుపుకుపోయి మక్తల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీ ఇవ్వాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె రామారావు, బి.నర్సింలు, బీకేఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గీతా సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కే.సిద్దార్థ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, పోలీస్ పటేల్ చంద్రశేఖర్ రెడ్డి, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు సూర్యప్రకాష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రవికుమార్ యాదవ్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

